## క్లుప్తంగా

### రక్తదానంపై అవగాహన కల్పించాలి



**తెయూ(డిచ్‌పల్లి):** తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ డిగ్రీ, పీజీ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కల్పించాలని జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బుస్స అంజనేయులు అన్నారు. ఈమేరకు గురువారం తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరిని కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. అలాగే రెడ్‌క్రాస్ చేపడుతున్న కార్యక్రమాల వివరాలను రిజిస్ట్రార్‌కు తెలియజేశారు. యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్‌ఆరతి, ఎన్‌ఎస్‌ఎస్ కో–ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి



**నిజామాబాద్‌అర్బన్:** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్‌చేశారు. ఈమేరకు గురువారం వారు నగరంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఎస్‌ఎఫ్‌ఐ నగర కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. నాయకులు విశాల్, కైఫ్, రషీద్, వీర్, పవన్ పాల్గొన్నారు.

### బడుల్లో సదుపాయాలు కల్పించాలి



**నిజామాబాద్‌అర్బన్:** ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశా రు. ఈమేరకు నగరంలో గురువారం వారు ధర్నా చేశారు. జిల్లా కన్వీనర్ దామ సునీల్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. నాయకులు జగదీష్, బాలకృష్ణ, ఇంద్రసేన, శ్రీకాంత్, శ్రీరామ్, సాయి, దుర్గాదాస్, మిథుల్, మణికంఠ, అజయ్ పాల్గొన్నారు.

### ఏఐఎస్‌జీఈఎఫ్ ర్యాలీలో టీఎన్‌జీవో నాయకులు



**సుభాష్‌నగర్:** అఖిల భారత ఉద్యోగ సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) ఆధ్వర్యంలో గురువారం పశ్చిమ్‌బెంగాల్‌లోని కలకత్తాలోగల సాల్ట్ లేక్ సిటీ ఈస్టర్న్ జోనల్ కల్చరల్ సెంటర్‌లో ఉద్యోగుల జాతీయ సదస్సు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా నాయకులు హాజరయ్యారు. సంఘం జాతీయ అధ్యక్షుడు సుభాష్ లంబ, ప్రధాన కార్యదర్శి శ్రీ కుమార్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ ప్రసంగించారు. జాతీయ సదస్సు బంగాలి విప్లవ గీతంతో మొదటిరోజు సభ ప్రారంభమైంది. నాయకులు చిట్టి నారాయణరెడ్డి, పోల శ్రీనివాస్, ఆకుల ప్రసాద్, వేణుగోపాల్, దినేష్ బాబు, జాకీర్ హుస్సేన్, ఉమాకిరణ్, విశాల్‌రెడ్డి పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో పలువురి చేరిక



**డిచ్‌పల్లి:** మండలంలోని దూసగాం గ్రామానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు దుర్గేష్, మండలక్ష్మణ్, ముల్క వెంకట్, చాకలి శ్రీనివాస్, మందరెడ్డి, మోహన్, రాములు, రాము, గంగాదర్, కంచెట్టి గంగాధర్, షాదుల్లా, న్యాస రాజేశ్వర్, సుందర్, ఇబ్రహీం పాల్గొన్నారు.

### అక్రమ అడ్మిషన్లు సరికాదు

**నిజామాబాద్‌అర్బన్:** నగరంలోని వినాయక్‌నగర్‌లో ఒక కోచింగ్‌సెంటర్‌లో అనుమతి లేకుండా బన్సల్ కాలేజీ పేరిట అడ్మిషన్లు తీసుకోవడం సరికాదని ఏబీపీఎస్‌యూ (అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ అన్నారు. తక్షణమే అధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కళాశాల నిర్వాహకుడు లక్ష్మణ్‌ను సంప్రదించగా అడ్మిషన్లు చేపడుతలేమని పేర్కొన్నారు.



వెస్లీనగర్ తండాలో దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉమ్మడి జిల్లా నోడల్ ఆఫీసర్ హరిత



కుర్దులపేట్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



కేశారం గ్రామంలో..

# వినతుల వెల్లువ

- ప్రారంభమైన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం
- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

**సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్:** నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన' గ్రామసభలు ప్రారంభమయ్యాయి. జనవరి 6 వరకు (8 పనిదినాలు) ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఇందుకోసం అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు రెండు సెషన్లలో సభలను నిర్వహించారు. మహిళలు, పురుషుల కోసం వేర్వేరుగా కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు వివరాలను ప్రత్యేకంగా రిజిస్టర్లో నమోదు చేస్తూ, దరఖాస్తుదారులకు రశీదులు అందించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నోడల్ ఆఫీసర్‌గా నియమితులైన ఐఏఎస్ అధికారిణి హరిత డిచ్‌పల్లి మండలం వెస్లీనగర్ తండా, ఇందల్వాయి మండలం రంజిత్ నాయక్ తండా, నిజామాబాద్ రూరల్ మండలం మాధవనగర్ గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన సభలను క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా సభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ యాదిరెడ్డి, ఆర్డీవో రాజేంద్రకుమార్, డీఆర్‌డీవో చందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండలంలోని గన్యతండా, చాంద్‌మియాబాగ్, బాలానగర్‌లో జిల్లా వ్యవసాయ అధికారి, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరంలో మొదటి రోజు 4838 దరఖాస్తులు రాగా, జనరల్ దరఖాస్తులు(రేషన్ కార్డు లేనివి, నీళ్ల కనెక్షన్, తదితర వాటికోసం )1434 వచ్చాయి. ఆరు గ్యారంటీలకు సంబంధించి ఉచితంగా ఫారాలు అందజేస్తామని మున్సిపల్ కమిషనర్ మకరందు తెలిపారు. ఎవరైనా ఫారాలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తే మా దృష్టికి తేవాలన్నారు. నగరంలోని 8వ డివిజన్, 39వ డివిజన్‌లల్లో ప్రజా పాలనకు సంబంధించి దరఖాస్తులు స్వీకరణ కేంద్రాలను మేయర్ నీతూకిరణ్ పరిశీలించి ఏర్పాట్లపై ఆరా తీశారు. రూరల్ మండలంలోని ఖానాపూర్, మాధవనగర్ గ్రామాల్లో ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడారు. ప్రజలందరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నగరంలోని శివాజీనగర్ గౌడసంఘంలో ప్రజా పాలనా కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎవరికీ ఇబ్బందులు కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



ధర్మపురి హిల్స్‌లో ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇవ్వడానికి బారులు తీరిన ప్రజలు



నగరంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు



బాలాగనర్‌లో మాట్లాడుతున్న ఎంపీడీవో



నగరంలోని సాయినగర్‌లో..



నాగారం 80 క్వార్టర్స్‌లో..



దరఖాస్తులను పరిశీలిస్తున్న మేయర్ నీతూకిరణ్



నల్లగుట్ట తండాలో..



నగరంలో..



పేయింటర్స్‌కాలనీలో దరఖాస్తుల కోసం తరలివచ్చిన ప్రజలు



నగరంలో ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్..



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు..



మాధవనగర్‌లో కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

## నేడు రూరల్ నియోజకవర్గస్థాయి క్రిస్మస్ వేడుకలు

**డిచ్‌పల్లి:** మండలకేంద్రంలో నేడు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ స్థాయి క్రిస్మస్ వేడుకలను నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ తెలిపారు. డిచ్‌పల్లిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేడుకలకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. క్రైస్తవులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు పొలసాని శ్రీనివాస్, శ్యాంసన్, పాస్టర్లు భిక్షపతి, ప్రభాకర్, దినకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందేలా చూడాలి

**ఖలీల్‌వాడి:** ప్రజా సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందేలా ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు చూడాలని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. ప్రజాపాలన దరఖాస్తులను పేదలకు అందేలా చూడాలని పార్టీ శ్రేణులకు మానాల సూచించారు. నాయకులు తాహెర్‌బిన్ హందన్, గడుగు గంగాధర్, ఆకుల లలిత, అరికెల నర్సారెడ్డి, రత్నాకర్, వేణురాజ్, యాదగిరి, రాజనరేందర్ గౌడ్, విపుల్‌గౌడ్, చంద్రకళ, ఉష, రేవతి, ఈసా, కేశ మహేష్, ప్రీతం, పంచరెడ్డి చరణ్, సుమన్ పాల్గొన్నారు.

**తెయూ క్యాంపస్‌లో..**

**తెయూ(డిచ్‌పల్లి):** తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఆవరణలో గురువారం తెలంగాణ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ ఆరతి, ఆర్ట్స్ మాజీ డీన్ ప్రొఫెసర్ కనకయ్యతో కలిసి తెయూ ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు కొమిరె శ్రీశైలం కేక్ కట్ చేశారు. నాయకులు మహేష్, రాజేందర్, విద్యార్థులు సాయి పవన్, విజయ్, బాలాజీ,మహేందర్ ఉన్నారు.



కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నేతలు

## సంక్షిప్తం

**నియామకం**

**ఖలీల్‌వాడి:** నిజామాబాద్ రైల్వే ఎస్సైగా సాయిరెడ్డి గురువారం నియమితులయ్యారు. కామారెడ్డి జిల్లాలోని బీబీపేట ఎస్సైగా ఆయన పనిచేయగా, బదిలీపై రైల్వే ఎస్సైగా వచ్చారు.

**సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు**



**నిజామాబాద్‌నాగారం:** తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, న్యాయం చేయడానికి ముందుకువచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ కౌన్సిలర్ కోనేరు సాయికుమార్ ధన్యవాదాలు తెలిపారు. నగరంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వానికి ఎల్లవేలలా రుణపడి ఉంటామన్నారు.

**ఘనంగా ప్రపంచ మిమిక్రీ దినోత్సవం**

**నిజామాబాద్ సిటీ:** నగరంలోని వినాయక్‌నగర్ తెలంగాణ రచయితల వేదిక కార్యాలయంలో గురువారం ప్రపంచ మిమిక్రీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రముఖ కళాకారుడు జాదూ యుగంధర్ రంగనాథ్‌ను తెరవే జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ సన్మానించారు. వేముల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**మోపాల్(నిజామాబాద్‌రూరల్):** మండలంలోని మంచిప్ప గ్రామంలోగల జ్ఞానోదయ హైస్కూల్‌లో ప్రపంచ మిమిక్రీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జైన్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ యార్లగడ్డ దక్షిణామూర్తి హాజరై, మాట్లాడారు. జిల్లాలోని ప్రముఖ మిమిక్రీ కళాకారులను సత్కరించారు.

**దరఖాస్తులు ఇంటింటికీ ఇవ్వాలి**



**ఖలీల్‌వాడి:** నగరంలోని అన్ని వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించాలని, అధికారులు దరఖాస్తులను ఇంటింటికీ అందించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినింగ్ జాయింట్ కోఆర్డినేటర్ సయ్యద్ ఖైసర్ అన్నారు. ఈమేరకు గురువారం మున్సిపల్ అధికారులకు ఆయన విన్నవించారు. స్పందించిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆర్పీలకు ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. నేటి నుంచి ఇంటింటికీ ప్రజాపాలన దరఖాస్తులు అందించనున్నారు.

**నిత్యవసర సరుకుల పంపిణీ**

**నిజామాబాద్‌నాగారం:** నగరంలోని జోస్ ఆలుక్కాస్ ప్రాంగణంలో గురువారం వాసవి జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు మోటూరి లక్ష్మణ్, నితిన్, అభినయ్, బచ్చు సాయికృష్ణ, స్నేహిత్, సౌరబ్, వెంకటేష్, సాయికృష్ణ ఉన్నారు.

**విద్యార్థులకు వైద్య పరీక్షలు**

**నిజామాబాద్‌నాగారం:** నాగారం ప్రభుత్వ పాఠశాలలో గురువారం సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించారు.విద్యార్థులకు కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. మేయర్ నీతూకిరణ్, వైద్యులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికం

**ఘనంగా మల్లన్న జాతర**



**జక్రాన్‌పల్లి(నిజామాబాద్‌రూరల్):** మండలంలోని పడకల్‌లో గురువారం మల్లన్న జాతర ఉత్సవాలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో భక్తుల సందడి నెలకొంది. సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఎంపీటీసీ గంగారెడ్డి, ఉపసర్పంచ్ రిత్విక్, వీడీసీ సభ్యులు గంగాధర్‌గౌడ్, బాజన్న, అజయ్, వంశీ, నరేష్, మోహన్ పాల్గొన్నారు.

**అయోధ్య అక్షింతల శోభాయాత్ర**



**నిజామాబాద్ సిటీ:** నగరంలోని వినాయక్‌నగర్‌లో గురువారం అయోధ్య అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఇందూర్ ఆధ్వర్యంలో పలు డివిజన్లలో అక్షింతల శోభాయాత్ర కొనసాగింది. ఈసందర్భంగా స్థానిక మహిళలు మంగళహారతులతో శోభాయాత్రకు స్వాగతం పలికారు. శివాజీ మహారాజ్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త ముజ్జ లక్ష్మన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ శ్రేణుల సంబురాలు

**ఖలీల్‌వాడి:** సింగరేణి రాష్ట్ర గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ విజయం సాధించడంతో గురువారం నగరంలో ఏఐటీయూసీ నాయకులు బాణాసంచా కాల్చి, సంబురాలు చేసుకున్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కారం చేయడంలో ఏఐటీయూసీ ముందుంటుందని అన్నారు.నాయకులు హనుమాండ్లు, అనిల్, సాయన్న, ప్రసాద్, ప్రకాష్ ఉన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**సుభాష్‌నగర్:** నగరంలోని ఆదర్శనగర్‌లో గురువారం మేరు సంఘం 20వ వార్షికోత్సవం, 2024 సంవత్సరం క్యాలెండర్‌ను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా మేరు కులస్తులతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నాయకులు సోమ హన్మంతరావు, పొల్కం గంగాకిషన్, సుదర్శన్, దశరథ్, దేవిదాస్, బుర్ర అశోక్, చంద్రకాంత్, సుదర్శన్ సత్యం, సుధీర్, మోహన్, పార్థసారధి, రెబ్బా ఆనంద్, గడ్డం నరేందర్ పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి

**ఖలీల్‌వాడి:** కార్మిక, ఉద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పేర్కొన్నారు. నగరంలోని సీఐటీయూ జిల్లా కమిటీ హాలులో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు రమేష్‌బాబు, నన్నేసాబ్, మోహన్, కొండ గంగాధర్, గణేష్, శోభ, స్వప్న, సరిత, పుష్ప, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 16 | 30 | గాజరుగడ్డ | 40 | 60 |
| బెండకాయ | 70 | 100 | పచ్చిమిర్చి | 50 | 75 |
| బీరకాయ | 70 | 100 | దోసకాయ | 20 | 40 |
| దొండకాయ | 50 | 80 | ఆలుగడ్డ | 16 | 30 |
| బీర్నీసుకాయ | 40 | 70 | గోబిగడ్డ | 20 | 40 |
| కాకరకాయ | 40 | 60 | గోబిపువ్వు | 40 | 60 |
| వంకాయ | 20 | 40 | బీట్‌రూట్ | 30 | 60 |
| పాలకూర | 30 | 50 | కరివేపాకు | 60 | 80 |
| మెంతికూర | 70 | 100 | చామగడ్డ | 40 | 60 |
| కొత్తిమీర | 30 | 50 | గోరుచిక్కుడు | 50 | 70 |
| పుదీనా | 50 | 80 | చిక్కుడుకాయ | 70 | 90 |
| క్యాప్సికం | 50 | 80 | | | |

– సుభాష్‌నగర్

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 63,250 | వెండి (కిలో) | 77,600 |
| 22 క్యారెట్స్ | 58,321 | | |

– నిజామాబాద్ బిజినెస్

### మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్సడ్ | 160 |
| | | లైవ్ | 120 |
| స్కిన్‌లెస్ | 200 | మటన్ | 750 |

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-2 | బాబుల్‌గమ్(తెలుగు)-10.30 |
| | హాయ్ నాన్న(తెలుగు)-1.30 |
| | డెవిల్(తెలుగు)-4.25 |
| | సలార్(తెలుగు)-7.20, 10.30 |
| స్క్రీన్-3 | డెవిల్(తెలుగు)-10.15,7.30,10.30 |
| | సలార్(తెలుగు)- 1.10,4.20 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | సలార్(తెలుగు)- 11.25, 6.10, 9.45 |
| | బాబుల్‌గమ్(తెలుగు)-3.00 |
| స్క్రీన్-2 | డెవిల్(తెలుగు)-11.15,6.00 |
| | సలార్(తెలుగు)-2.25 9.10 |
| స్క్రీన్-3 | బద్మాష్ గాలీకీ(తెలుగు)-12.25 |
| | ఉమాపతి(తెలుగు)-3.15 |
| | హాయ్ నాన్న(తెలుగు)-6.45 |
| | యానిమల్(తెలుగు)-10.00 |
| స్క్రీన్-4 | డుంకీ(హిందీ)-12.20 6.55 |
| | హాయ్‌నాన్న(తెలుగు)-3.40 |
| | బాబుల్‌గమ్(తెలుగు)-10.15 |
| దేవి | డెవిల్(తెలుగు) |
| నటరాజ్ | బాబుల్‌గమ్(తెలుగు) |
| లలితామహల్ | సలార్(తెలుగు) |
| విజయ్ | సలార్(తెలుగు) |